# నీవు పెండ్లి చేసికోబోతున్నావా?

## మత్తయి 19:3-9,

## పరిశీలన

నేను ఒక వివాహాన్ని నిర్వహించడానికి అంగీకరించే ముందు, కాబోయే వధూవరులతో వారిరువురి వివాహం ఎలా ఉండాలని దేవుడు కోరుతున్నాడో పదేపదే ప్రస్తావించాలని అనుకుంటాను. కాని విచారణీయమైన అంశం ఏమిటంటే నా సలహా వారి వివాహానికి కొన్ని వారాల ముందో, కొన్ని రోజుల ముందో, కేవలం కొన్ని గంటల ముందో మాత్రమే సాధ్యపడుతుంది. ఇలాంటి సమయంలో నా మాటలు వారి ఆలోచనల మీద అంతగా ప్రభావం చూపదు. వారు వివాహం చేసుకొవాలని తలపెట్టినప్పుడే కొన్ని నెలలు సంవత్సరాలకు ముందుగానే ఈ సంగతులను వారికి చెప్తే బాగుండునని నేను తరచుగా అనుకుంటాను. ఈ ప్రసంగంలో అదే చేయబోతున్నాను.

"నీవు పెండ్లి చేసికోబోతున్నావా?" అని నేను ఈ ప్రసంగాన్ని పిలుస్తున్నా.[1] ఆరాధన కార్యక్రమానికి ముందు వివాహమాడబోతున్న ఒక యువ జంట సువార్తికునితో మాట్లాడగోరిన సంగతి Neale Pryor చెప్పాడు. ఆరాధన ముగించిన తరువాత, సువార్తికుడు వారి పేర్లు గుర్తు చేసికోలేక పోయాడు, "చివరి ప్రార్థన ముగించిన తరువాత పెండ్లి చేసికోగోరిన వారు ఆఫీసుకు వస్తారా?" అని ప్రకటించాడు. ఒక పురుషుడు పండ్రెండు మంది స్త్రీలు వచ్చారని Neale అన్నాడు.[2] ఇంతకు వాస్తవమేమంటే, స్త్రీలుగాని లేక పురుషులుగాని అనేకులు వివాహం చేసికోవాలనే ఆలోచనలో ఉంటారు. జీవితపర్యంత బంధం పడకముందు, ఆ అంశాన్ని గూర్చి తీవ్రంగా ఆలోచించవలసిన సమయం యిప్పుడే.

యువకులతో వివాహాన్ని గూర్చి నేను మాట్లాడేటప్పుడు, నేను మామూలుగా మత్తయి 19:3–9తో ఆరంభించుతాను.[3] అదే నేను యిప్పుడు మీతో పంచుకోగోరుతున్నాను.[4]

### వివాహం దేవుని నుండి కలిగింది (మత్తయి 19:4-6)

వివాహము దేవునిచే స్థాపింపబడింది (మత్తయి 19:4, 5). దేవుడు లోకాన్ని చేసినప్పుడు "మంచిది కాదు" అని ఆయన తొలిగా చెప్పింది "నరుడు ఒంటరిగా" ఉండడాన్ని గూర్చియే (ఆది. 2:18). దేవుడు స్త్రీని "సాటియైన సహాయముగా" నిర్మించాడు (ఆది. 2:18).[5] స్త్రీని నిర్మించిన తీరు ఆది. 21:21, 22లో కన్పిస్తుంది. తనపై ఏలుబడిచేయునట్టు స్త్రీ పురుషుని తలలోనుండి తీయబడ లేదు. కాళ్లక్రింద త్రొక్కబడునట్టు ఆమె పాదము నుండి తీయబడలేదు. అతని ప్రక్కలోనుండి, తనకు ఎల్లప్పుడు సన్నిహితంగాను ప్రియముగాను తన కాపుదలలోను ఉండునట్టు తీయబడిందని చెప్పుతూ ఉంటారు.

వివాహానికి దైవికమైన ఆరంభమున్నందున, దేవుని వాక్యమందు కనబడు సూత్రాల

మీదనే దేవునికి అంగీకారమైన, నిజముగా ఆనందదాయకమైన వివాహం ఏర్పడవలసి ఉంది.

## వివాహానికి సిద్ధత అవసరం
## (మత్తయి 19:4-6)

మంచి వివాహాలు ఊరకనే ఉత్పన్నం కావు. వివాహంలో దేవుడు కోరిన కొన్ని అవసరతలు మన లేఖన భాగంలో కన్పిస్తాయి.

వివాహానికి ***వ్యత్యాసం*** కావాలి: దేవుడు వారిని "పురుషునిగాను స్త్రీనిగాను సృజించెను" (4 వ.). ఆయన వారిని పురుషుడు పురుషుడుగాను లేదా స్త్రీని స్త్రీని గాను సృజింపలేదు. గనుక ఒకే లింగానికి సంబంధించిన వివాహాలు దేవునికి హేయము (రోమా. 1:26, 27).

వివాహము ***విడిచిపెట్టడాన్ని*** కోరుతుంది: "ఇందును బట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి" (మత్తయి 19:5). వివాహము క్రొత్త సంబంధ స్థాపనమైయుంది.

- వీలైతే, భౌతికంగా వెడలి పోవడమైయుంది. యువకుడు, యువతి తమ సొంత గృహము కలిగియుండాలి. క్రొత్త దంపతుల మధ్య పోట్లాటలకు అత్త మామలు హేతువైయుండవచ్చు.[6]
- ఆర్థికంగా వెడలిపోవలసి యుంటుంది, కుటుంబ ఆర్థిక బాధ్యతను వహించగలిగే వరకు పురుషుడు వివాహానికి సిద్ధంగా లేడు.[7] కుటుంబ తగువులకు మూడు ప్రధాన కారణాల్లో ఆర్థిక పరిస్థితి ఒకటి.
- అన్నిటికి పైగా, ఉద్వేగాన్ని విడిచి పెట్టవలసియుంది. "అమ్మ ఈ విధంగా వండదు" అని చెప్పే యువకుడు గాని," "డాడి యిలా దాన్ని బిగించరు" అనే యువతి గాని తమ "తల్లిని తండ్రిని" విడిచిపెట్టిన వారు కారు. వివాహం తరువాత, నీ తల్లిదండ్రులను యింకను ప్రేమిస్తావు కాని, ఆ సంబంధం వ్యత్యాసంగా ఉంటుంది. ఆ గడియనుండి, నీ జీవితంలో అతి ప్రాముఖ్యమైన వ్యక్తి నీ జత.

వివాహము ***హత్తుకోవాలని*** కోరుతుంది: పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును (మత్తయి 19:5). "హత్తుకొనుట"[8] అనే దానిని హెబ్రీ పద అర్థము "అతుక్కొనుట."[9] రెండు అట్టలు తగినట్టుగా (కరిపించి) అతికించినప్పుడు, ఆ బంధము కొయ్యికంటె బలీయంగా ఉంటుంది. ఆ అట్టలను రెండు భాగాలుగా నీవు ఎన్నడును వేరుచేయలేవు. అలా చేయదలచుకుంటె కనీసం ఒక్కటిని–కడకు రెండునైనా పోగొట్టు కొనియుండవచ్చు.

వివాహానికి ***ఏకమవ్వడం*** అవసరం: "వారిద్దరు ఏక శరీరమైయుందురు ... కాబట్టి వారికను ఇద్దరుకాక ఏక శరీరముగా ఉన్నారు" (5బి–6ఎ వ.)

- చట్టపరమైన ఏకత్వమైయుండాలి. మనము దేశపు చట్టాలకు లోబడాలని బైబిలు చెప్తుతుంది (రోమా. 13:1), వివాహపు చట్టాలతో సహా.
- వారు *భౌతికంగా* ఏకమైయుండాలి. "ఏకశరీరము" అనేది ప్రత్యేకించి లైంగిక సంబంధాన్ని సూచిస్తుంది (1 కొరింథీ. 6:16). ఈ బాంధవ్యము వివాహమందు రమ్యంగా ఉంటుంది, కాని వివాహ బాంధవ్యానికి వెలుపల అది బహు నీచమైయుంటుంది. వివాహపు ప్రధానమైన మూడు సమస్యలలో లైంగిక సంబంధం ఒకటి.
- ఉద్వేగపు ఏకత్వముండాలి (ఎఫెసీ. 5:28, 29 చూడు). మాట్లాడుకొనడం కలసి పనిచేయడం అవసరం. నీ వివాహం సరిగా ఉంటుందని ఊహించకు. మంచి వివాహబంధాన్ని అల్లడానికి జీవితమంతా పనిచేయవలసి యుంటుంది.
- అన్నిటిపైన, *ఆత్మసంబంధమైన* ఏకత్వం అవసరం: క్రీస్తుకు సంఘానికీ మధ్య ఉన్న ఏకత్వంలాంటిది (ఎఫెసీ. 5:31–33). "మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందు" టకు (2 పేతురు 3:18), మంచి క్రైస్తవ జోడి లభించునట్లు యిప్పటినుండే ప్రార్థించ నారంభించు. ప్రభువు యెడల ఉభయులకున్న ప్రేమకంటె వివాహాన్ని ఏకంగా బంధించగలది ఏదీ ఉండదు.

## వివాహము జీవితాంతము వరకు (మత్తయి 19:6-9)

నీవు గ్రహించవలసిన అతి ముఖ్యమైన సంగతి ఏమంటే – వివాహము శాశ్వతమైనది లేక స్థిరమైనది: "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచకూడదని చెప్పెను" (మత్తయి 19:6బి).[10] పరిత్యజించడాన్ని దేవుడు అసహ్యించుకుంటాడు (మలాకీ 2:16). "ఇది పని చేస్తే వివాహం జీవితాంతం వరకే" అనే తత్వంతో నీవు వివాహంలో ప్రవేశించినట్టయితే, అది పాడైపోతుంది. గనుక నీ వివాహంలోనికి సమస్యలు ప్రవేశించితే, విడాకులు పరిష్కారం కాదని గ్రహించాలి. ప్రభువు యిష్టం నెరవేర్చడానికి స్త్రీ పురుషులు పూనుకొన్నట్టయితే, ఆయన సహాయముతో వారు సమస్యలను పరిష్కరించుకొనగలరు (ఫిలిప్పీ. 4:13).

## ముగింపు

నేను ఈ విషయాలను గూర్చి ఒక యువ జంటతో మాట్లాడుతున్నట్టయితే, వారు స్పందించుతూ ప్రశ్నలు అడుగవచ్చు. నేను చెప్పినదాని విషయంలో మీకు ఏ ప్రశ్నలైనా ఉంటే, నాకు తెలియజేయండి.[11] ఏదో ఒక రోజు పెండ్లి చేసుకోవాలనే ఆలోచన ఉంటే, దైవ నియమంలో నిన్ను ప్రోత్సహించేవారు లేదా "నీ హస్తాన్ని బలపరచేవారు" ప్రభువునందు నీకు దొరకాలని నా ప్రార్థన (1 సమూ. 23:16). "ప్రభువు నిన్ను దీవించి కాపాడును గాక" (సంఖ్యా. 6:24).

## సూచనలు

[1]ఈ శీర్షికను ఉపయోగించి ఓక్లహోమాలోని వ్యాగనర్ దగ్గర ఒక యువ బృందంతో నవంబర్ 1961లో మాట్లాడాను. నీల్ పెరియార్ బ్రౌన్ ట్రేయిల్ క్రీస్తు సంఘములో యౌవనస్థులతో "మీరు వివాహము చేసుకోవాలని అనుకుంటున్నారా" అనే అంశం పై మాట్లాడారు. శీర్షిక ఒకటే అయినప్పటికి అందించిన తీరు వేరుగా ఉంది. సహోదరులు పెరియార్ పాఠంలోనుండే ముందుకు కొనసాగుతున్న ఈ కథ తీయబడింది. [2]"నాపై కోపగించుకోకండి ఇది పెరియర్స్ నుండి అని" నేను చేర్చుతూ ఉంటాను. [3]ఈ వాక్య భాగమునకైన పూర్వ చరిత్రను "నీకు ప్రశ్నలున్నప్పుడు" అనే పాఠం నుండి వివరించు. [4]ఇక్కడ యివ్వబడిన విషయం క్లుప్తంగా చెప్పబడింది. నీవు దానిని వివరించి, ఉదాహరించి అన్వయింపజేయి. [5]"సాటియైన సహాయము" అని ఉంది. [6]వివాహములోని విభేదాలకు కారణం అత్త మామలు, డబ్బు, కామత్వం అనేవి పట్టికలో ముఖ్యమై ఉంటాయి. [7]భర్త భార్యకు శిరస్సైయుండాలి (ఎఫేసీ. 5:23) ఈ శిరోపదం అధికారం కంటె భార్యను పోషించు బాధ్యతను యిస్తుంది. (ఎఫేసి. 5:28, 29) ఇందులో ఆర్థిక బాధ్యత కూడ చేర్చబడింది. యువతీయువకులు ఉద్యోగం చేయవచ్చునేమో కాని కుటుంబం యొక్క భౌతికమైన అవసరతలను తీర్చుట తండ్రి/భర్తయొక్క బాధ్యతయై యుంది. [8]ఆదికాండం 2:24లో హత్తుకొనుట అనే పదం ఉపయోగించబడింది. [9]Don and Jane McWhorter, *Living Together in Knowledge* (Huntsville, Ala.: Publishing Designs, 1988), 60. (Emphasis theirs.) [10]ఇక్కడ సామాన్యంగా నేను ఏడవ వచనం నుండి తొమ్మిదవ వచనం వరకు సూచిస్తాను. "వివాహము, విడాకులపై ఉపదేశం" అనే అనుబంధపు పాటాన్ని చూడు.

[11]ఈ విషయాలను ఒక ప్రసంగంలో వివరించినట్లు వాక్యం తెలుపుతుంది. ఇది తరగతిలో ఉపయోగిస్తే కొన్ని ప్రశ్నలతో ప్రోత్సహించవచ్చు.